# ప్రాయశ్చిత్తం

## వి. కనకదుర్గ

దుమ్ము రేపుకుంటూ అతడు దిగిన బస్సు వెళ్లిపోయింది. చెట్టుక్రింద నున్న సైకిల్ షాపులో పంచర్ కొడుతూ నిలబడిన యువకుడిని సమీపించాడు విద్యాసాగర్.

"నీటిలో మునిగే వెంకటేశ్వరుని గుడికి వెళ్ళడానికి బస్సు వుందా?" అడిగాడు విద్యాసాగర్ ఆ సైకిల్ షాపు అతనిని.

అతడు తల ఎత్తి ఎగాదిగా చూచి "వుందండి! కానీ ఈ వేళకు రాదండి. ఇంకా రెండు గంటలు పడతాయి. నడిచే వెళ్ళండి. ఒకటిన్నర మైలు మాత్రమే..."

నడవసాగాడు విద్యాసాగర్. సరిగ్గా మూడవ కిలోమీటర్లో గుడిసెలూ, పెంకుటిళ్ళూ కనిపించసాగాయి.

బంగళాలాగా కనిపించిన ఓ ఇంటి వాకిట్లో భుజం చుట్టూ శాలువా కప్పుకుని కూర్చుని వున్న ఆ వృద్ధుడిని సమీపించి అడిగాడు "నీటిలో మునిగే వెంకటేశ్వరుని గుడికి ఎలా వెళ్ళాలి?"

"ఈ రోజు మీరు గుడికి వెళ్ళలేరు. గుడి మైలపడి పోయిందంటూ మూసేశారు..."

"మైల పడిపోయిందా?" అర్థంగాక అడిగాడు విద్యాసాగర్.

"ఓ తక్కువ జాతి స్త్రీ గుడి లోపలికి ప్రవేశించింది. గుడిని కడిగి శుభ్రం చేసిన తర్వాతే తెరుస్తారు. ఇంకొద్దిసేపట్లో పంచాయితీ పెట్టి ఆ స్త్రీని శిక్షిస్తాములే! నీవు బాధపడకు..."

విద్యాసాగర్‌కు కోపం ముంచుకొచ్చింది.

"ఏ జాతికి చెందినవారయినా సరే. గుడిలోకి వెళ్ళేందుకు హక్కుందని ప్రభుత్వమే ఉత్తరువు జారీ చేసింది. మీకు తెలీదా ఆ సంగతి?"

ముసలాయన నవ్వాడు.

"తెలుసు. ఏవూరబ్బాయి మీది?"

"విశాఖపట్టణం... రాజ మహేంద్రవరంలో బస్సు ఆగగానే 'వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం' అని బోర్డు చూశాను. వెంటనే వచ్చాను..."

"ఎంతో హుషారుతో వచ్చినట్లున్నావ్. ఈ రోజు చూస్తే ఇలాగైంది. పెట్టెను అలా వారగా వుంచి లోపలకు వచ్చి కూర్చోండి. కాఫీ త్రాగుతారా?"

"ఏం వద్దండి" అంటూనే సూట్‌కేసును వారగా పెట్టేసి కుర్చీలో కూర్చున్నాడు.

"నీటిలో మునిగే గుడి అంటూ ఎలా పేరు వచ్చింది దీనికి?" ఆసక్తిగా అడిగాడు విద్యాసాగర్.

"అదా... గుడి నదికి మధ్యగా వున్నది. నదిలో నీరు ఎక్కువయ్యే వేళలో గుడిలోని వెంకటేశ్వరుని విగ్రహం నీటిలో మునిగిపోతుంది. అలాంటి సమయాలలో అర్చకుడు, ధర్మకర్త ఇద్దరూ కలిసి వెంకటేశ్వరుని బయటకు తెచ్చి తూర్పు మండపంలో వుంచుతారు. నీరు ఇంకీ పాయ్యే వరకు త్రిపూటలూ మండపంలోనే పూజలు. సంవత్సరానికి రెండుసార్లు ఆ దేవుడు నీటిలో మునిగి పోవడం రివాజు. అందుకే ఆ పేరు..."

"నదిలో ఇప్పుడు నీరుందాండి"

"చుక్క నీరు లేకపోవడంతో గత రెండేళ్ళుగా వెంకటేశ్వరుడు నీటిలో మునగలేదు. వర్షం బాగా పడితేగానీ నదిలో నీరు నిండదు"

ఎవరో వచ్చి పిల్చారు.ముసలాయన తిరిగి చూశాడు.

"ఏమిట్రా రవీ?"

"పంచాయితీ చేరింది. తమరిని పిల్చుకురమ్మన్నారండి"

"ధర్మకర్త వచ్చేశారా?"

"వచ్చేశారండి"

ముసలాయన లేచాడు. విద్యాసాగర్ భుజంపైన చెయ్యివేసి "మీరు ఓ పని చెయ్యండి. ఈ రాత్రి మా ఇంట్లోనే నిద్ర పోయి రేపు వెంకటేశ్వరుని దర్శించి వెళ్ళొచ్చు. నేను వంటరివాడిని. ఏ ఇబ్బందులూ కలగవు మీకు..."

చేసేదిలేక సమ్మతించాడు విద్యాసాగర్.

మర్రి చెట్టుక్రింద పంచాయితీ గుమిగూడింది.

ప్రజలు కూర్చుని వుండగా, స్త్రీలు గుంపుగా నిలబడి వున్నారు. సిమెంట్ అరుగుపై ధర్మకర్త, పూజారి ఇద్దరూ కూర్చుని వున్నారు. వాళ్ళకు ఎడమ వైపున కాస్త దూరాన ఆ స్త్రీ నిలబడివుంది.

ముసలాయన గొంతు సవరించుకుని అన్నారు.

"మల్లమ్మ అన్న ఈ మాల స్త్రీ గురించి, ఈమె జాతి గురించి మనం ఎరుగుదుము. ఊరి మైలలన్నింటినీ భరిస్తున్న ఈమెను గుడిలోకి వెళ్ళకూడదని కట్టుబాటు విధించాం. ఆ ఆజ్ఞను మీరి గుడిలోకి ప్రవేశించింది..."

మల్లమ్మ బ్రతిమిలాడింది.

"దొరలారా!నేనంటున్నది శాంతంగా వినండి!నాతో పాటే వచ్చిన మా చిన్నబ్బాయి నా చేతిని విదిలించుకు పరుగెత్తాడు. నేను వాడిని పట్టుకునేలోగా గుడిలోకి వెళ్ళిపోయాడు. ఎవరి కంటనూ పడగూడదన్న ఆత్రుతతో నేనూ లోపలికి దూరి కుర్రాడిని లాక్కొని

## నవవర్ష స్వాగతము

క: శ్రీ క్షయవత్సరనామ! సు
భిక్షమ్ముగ పౌరతతికి భీతి నశింపన్
అక్షిపర్వముగ సేమము
నక్షయముగ గూర్పుమా! నవాబ్ద! ధరిత్రిన్

క: గతియించెను బో క్రోధన
మతిహీనత, హింసకిరవు, మా యిక వృత్తిన్
సుతరాము హితవు గోరని
పతితమ్మగు గుణము బాయ బరగుము త్రోవన్.

వనమది పాలాశ కుసుమారుణిమ
మిన కిరణోజ్వలమును రసాల తరువు
కిసలయముల గుడిచిన కో
కిలా బృందగాన మధువు చెవి కింపుగ

క: శిశిరము వెలవెలబారెను
శశియటు రవిరాగ, మిగుల సరస వసంతా
తిశయము మ్రోళ్ళు చిగురిం
ప, శుభదము మధుమాస శోభ పరిణతమయ్యెన్

క: భద్రగిరి రామభద్రుని
భద్రదయౌ జానకమ్మ, భవ్య సుకల్యా
ణార్థము, భక్తిరస సము
న్నిద్రము మా తెల్గుజనత నిగమహితమ్మున్

—దేశపతి గోపాలకృష్ణ

బయడకు వస్తుండగా పూజార్లవారి కంటపడ్డాను...''

''నీవు గుడిలోకి అడుగు పెట్టినది నిజమే కదూ?'' ముసలాయన ప్రశ్నించాడు.

ఆ స్త్రీ ఏడవడం ప్రారంభించింది

ధర్మకర్త ఓ సారి చుట్టూ కలియచూచి నీతిని పురమాయించారు.

''మన గ్రామంలోని ఈ మల్లమ్మ జాతి గూర్చి మీకు తెలుసు. గ్రామ ప్రజలందరి మనసులోనూ ఓ పద్ధతి, విధానం అన్న భయాన్ని కలిగించాలన్న ఉద్దేశం తోనూ, ఓ హెచ్చరిక కోసమూ గుడిని మైలపరచిన మల్లమ్మను కొరడాదెబ్బలు పది కొట్టాలని ఈ పంచాయతీలో తీర్పయింది.''

''కొరడా తీసుకురండ్రా''–ధర్మకర్త శాసించాడు.

నాలుగు అడుగుల పొడుగున, నల్లగా, లావుగా వున్న కొరడా వచ్చి చేరింది.

''రామయ్యా! కొరాడా అందుకుని... త్వరగా కానించేయ్...''

* * *

ఆ రాత్రి విద్యాసాగర్‌కు నిద్రే పట్టలేదు. అతని ప్రక్కన పడుకుని వున్న శేషగిరిని తిరిగి చూశాడు.

''ఏమిటి నిద్రపోలేదా?''

''ఆ స్త్రీకలాంటి శిక్ష ఇవ్వడం సబబు కాదండి''

''ఓ... మీరింకా దాని గురించే ఆలోచిస్తున్నారా! ఇలాంటివి ఈ గ్రామంలో సహజమే మరి...''

వాకిట్లో ఎవరో తలుపు కొట్టిన చప్పుడయింది.

''ఎవరది?'' ముసలాయన లేచివెళ్లాడు. పూజారి, ధర్మకర్త ఇద్దరూ చేతుల్లో లాంతర్లతో నిలబడివున్నారు. ఇద్దరి ముఖాలలోనూ తొట్రుపాటు.

''దక్షిణంవైపు కుండపోతగా వర్షం కురుస్తూందట... నదులన్నీ నిండిపోయాయి... మన కొలనులో గూడా నీరు నిండిపోయింది...''

శేషగిరి ఆకాశాన్ని తలఎత్తి చూచి, గడ్డం రాసుకున్నాడు.

''అంటే... వెంకటేశ్వరుణ్ణి మంటపానికి తీసుకు పోదామంటారా?''

''తీసుకుపోదామా అని మెల్లగా అడుగుతారేమి టండి? రేపు ఉదయం వరకూ కూడ ఆగలేము. గుడి మునిగిపోతుంది.''

ఆకాశం భయంకరంగా ఉరిమింది. నల్లటి మేఘపు తెరల వెనుకనుండి ఓ మెరుపు మెరిసి మాయమైంది. 'టప్...టప్' మని వాన చినుకులు ఇంటి పెంకులపై వచ్చిపడ్డాయి. శేషగిరి తీగలో ఆరవేసిన శాలువను లాగి కప్పుకుంటూ విద్యాసాగర్ కేసి అడిగాడు.

''మీరు ఇంట్లోనే వుంటారా, లేక నాతోబాటు వస్తారా?''

''నేనూ వస్తానండి!''

గోదావరి చీకట్లో జలజలా ప్రవహిస్తూంది. దూరం నుండి మసకమసకగా కనుపిస్తూంది గుడి గోపురం.

''ఇప్పటికే మోకాలి వరకూ నిండిపోయినట్లుంది నీరు''

''పూజారిగారు! మీరు మాత్రం గుడి లోపలికెళ్ళి పట్టువస్త్రంతో వెంకటేశ్వరుణ్ణి కప్పి తీసుకువచ్చే యండి. మేమిక్కడే వుంటాము!''

''అలాగేనండి'' పూజారి నిదానంగా నీటిలోకి దిగి గుడికేసి నడవసాగారు.

ధర్మకర్తకు చిరాకేసింది.

''సాయంత్రం ఆరుగంటల వరకూ ఆకాశం నిర్మలంగానే వుండిందిగా. ఇప్పుడేమిటిలా కుండపోత గా కురుస్తుంది? బిడ్డ పుట్టబోయేది, వాన రాబోయేది సరిగ్గా చెప్పడం ఎవరి తరమూ కాదనట్లుగా వుంది!''

''వచ్చేనెల కురవాల్సిన వాన ఇది.ఇప్పుడే కురుస్తుంది. ఈ కలియుగంలో అంతా తలక్రిందులైపోయింది.''

గుడి మెట్ల దగ్గర పూజారి కనిపించారు. మసక వెలుతుర్లో వెంకటేశ్వరుని విగ్రహాన్ని కాబోలు, పట్టు

వస్త్రంతో కప్పి గుండెలకు హత్తుకుని వున్నారు.

నీరు ఆయన నడుము వరకూ పెరిగిపోయింది.

"పూజారిగారూ... త్వరగా రండి" ధర్మకర్త కేకేశారు.

పూజారి ఒడ్డుకేసి నడుస్తున్న కొద్దీ గోదావరి నీరు ఎక్కువవుతూనే వుంది. పూజారి వుక్కిరిబిక్కిరి అవుతున్నారు.

"పూజారి గారు... త్వరగా రండి"

నదికి తూర్పు దిశగా దీకట్లో పెద్ద శబ్దం విన్పించింది.

పది అడుగుల ఎత్తున నీరు ఓ కట్టివగోడలా ప్రవహిస్తుండగా... పూజారి అందులో మునిగి, అలల వేగానికి దొర్లుతూ... దొర్లుతూ...

"పూజారి గారు... పూజారి గారూ..."

* * *

తెల్లవారింది.

సూర్యరశ్మి ఆ గ్రామంలో ప్రవేశించే ముందే గ్రామ ప్రజలందరూ నది ఒడ్డున గుమిగూడారు. అందరూ ఒడ్డులో పూజారి శవం ఎక్కడైనా దొరుకుతుందా అంటూ ఆత్రుతగా వెతకసాగారు.

ఆకాశం నిర్మలంగా వుంది. గోదావరి వేగంగా ప్రవహిస్తుంది.

పూజారి రెండు బండరాళ్ళకు మధ్యగా చిక్కుకుని కనబడ్డారు. తలలో రక్తపు గాయాలు.

"ఊపిరి వుందా చూడు"

"ఆఁ... మెల్లగా వస్తుంది"

శేషగిరి ధర్మకర్తను అడిగేరు.

"వెంకటేశ్వరుని విగ్రహం కనబడ్డం లేదే? ఏమయింది?"

ఈత తెలిసిన కొందరు నీటిలో దిగి వెతికారు. అప్పుడు ఆ మాల అబ్బాయి పరుగెత్తుకొచ్చాడు.

"అయ్యా... నాతో కొంచెం రండి" గోదావరి ఒడ్డులోని ఆ గుడిసెను చూపిస్తూ అన్నాడు ఆ అబ్బాయి.

ఆ విగ్రహం గుడిసె వాకిట్లో వెల్లకిల్లా పడివుంది. విగ్రహం వున్న చోటకు కొద్దిదూరాన మల్లమ్మ వాళ్ళ కులస్థులు కొందరు భయం భయంగా నిలబడివున్నారు.

"అయ్యా... క్షమించాలండి! మల్లమ్మ గుడిసెకు ముందు పడివుందండి ఈ విగ్రహం. ఎలా వచ్చి పడిందో మాకు తెలీదండి"

ధర్మకర్త వెంకటేశ్వరుడి విగ్రహాన్ని ఎత్తాడు. విగ్రహం ముఖంలో ఓ మందహాసం!

"నా గుడిలో అడుగుపెట్టిన మాత్రాన మల్లమ్మను పదిసార్లు కొరడాతో కొట్టావే! ఇప్పుడు నేనే ఆమె గుడిసె వాకిట్లో వచ్చి పడివున్నానుగా! నన్ను ఎన్నిసార్లు కొట్టబోతున్నారు?"

అందరూ దిగ్భ్రాంతి చెందిన వారిలా నిలబడిపోయారు. ఆమెకు వేసిన శిక్షకు ప్రాయశ్చిత్తంగా దేవుడు ఆ గుడిసె వాకిట్లో పడివుండగా దర్శించానన్న సంతృప్తితో బయటకు వచ్చాడు విద్యాసాగర్.

మీరు ఊహించని కొత్త శీర్షిక

# ఇది పాఠకుల అభిమాన శీర్షిక

**విభిన్న** అభిరుచుల సమ్మేళనంగా వెలువడే ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికను ప్రతి వారం చదివి ఆనందించే లక్షలాది మా ప్రియ పాఠకుల కోసం వివిధ రంగాలకు సంబంధించిన ఈ ఆసక్తికరమైన పోటీని నిర్వహిస్తున్నాము.

ఈ పోటీలో పాల్గొనేందుకు మీరు కూపన్లు కత్తిరించి పంపనక్కరలేదు; వ్యాసాలు వ్రాసి పంపే అవసరమూ లేదు. సింపుల్‌గా మీరు ప్రతి అంశం క్రింద మీకు తోచిన జవాబును వెంటనే ఓ కాగితం మీద అదే వరుస క్రమంలో వ్రాసి మాకు పంపండి చాలు!

సకాలంలో మాకు అందిన ఎంట్రీల పరిశీలన ద్వారా మీ అభిప్రాయాలన్నిటిని క్రోడీకరించి ఒక సమగ్రమైన అంచనాగా ప్రచురిస్తా ము. అంటే, ఆయా అంశాలకు సంబంధించి అఖిలాంధ్ర పాఠకులుగా ఒక నిర్దుష్టమైన తీర్పును మీరు ఇవ్వబోతున్నారన్న మాట! ప్రామాణికంగా ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక నిర్వహిస్తున్న ఈ పోటీ ద్వారా మీరు ప్రకటించే అభిప్రాయాలు ఆయా రంగాలలోని ప్రముఖులకు/ఔత్సాహికులకు టానిక్‌లా పనిచేస్తాయన్న విషయం వేరే చెప్పనవసరం లేదు.

## ఇవిగో మీరు పేర్కొనవలసిన అంశాలు

* 1985 నుంచి '86 మార్చి 31వ తేదీలోపు విడుదలైన తెలుగు చిత్రాలలో మీరు బాగా ఇష్టపడిన 10 సినిమాలు.

* ఇదే కాలవ్యవధిలో విడుదలైన తెలుగు చిత్రాలలో మీకు నచ్చిన 10 పాటలు

* 1985 నుంచి 1986 మార్చి 31 వరకు తెలుగువారిలో ప్రముఖ వ్యక్తి ఎవరు?

* 1985తో మొదలై 1986 మార్చితో ఆఖరైన 15 మాసాల వ్యవధిలో వెలువడిన సీరియల్స్ (ఏ పత్రిక'లోనివైనా)లో మీకు నచ్చిన 10 ఉత్తమ నవలలు

* మీకు నచ్చిన, మీరు మెచ్చిన పది మంది ఉత్తమ రచయితలు/రచయిత్రులు

* రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాలలో '85- మార్చి '86 మధ్య మీకు ఆసక్తి కలిగించిన 10 సంఘటనలు

* జనవరి 1985 నుంచి ఇప్పటివరకు మీకు నచ్చిన 10 దూరదర్శిని కార్యక్రమాలు

కవరు మీద 'ఇది పాఠకుల అభిమాన శీర్షిక' అని వ్రాయాలి.

మీరు పంపిన ఎంట్రీల నుంచి లాటరీ ద్వారా ఎంపిక చేసిన యాభైమంది పాఠకులకు ఆరునెలల పాటు ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక బహుమతిగా పంపుతాము.

ముగింపు తేదీ 15-5-1986

చిరునామా:

ఇది పాఠకుల అభిమాన శీర్షిక,
కేరాఫ్ ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్ట్ బాక్స్ నెం. 712, లబ్బీపేట, విజయవాడ- 10.